



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 194

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

సోమవారం 11 డిసెంబరు 2023


## వరద ముంపు ప్రాంతాల్లో హెూంమంత్రి తానేటి వనిత పర్యటన







**కొవ్వూరు,కలంకౌంటర్ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా వరద ముంపు ప్రాంతాల్లో రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పర్యటించారు. బాధితులను కలిసి వారి కష్ట,నష్టాలను అడిగి తెలుసుకుని బాధితులకు నిత్యావసర సరుకుల కిట్ లను అందజేశారు. ఆదివారం సాయంత్రం తాళ్లపూడి మండలం ప్రక్కిలంక, అన్నదేవర పేట గ్రామంలోని జాన్ పేట ప్రాంతాల్లో హెూంమంత్రి పర్యటించారు. తుఫాను కారణంగా వరద వల్ల నీట మునిగిన కాలనీలను సందర్శించారు. అక్కడ నివసిస్తున్న వారిని హెూంమంత్రి తానేటి వనిత ఓదార్చారు. ప్రక్కిలంక 73 మందికి, అన్నదేవరపేటలో 66 మందికి 25 కేజీల బియ్యం, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పామాయిల్, కందిపప్పులతో కూడిన నిత్యావసర కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం, నిత్యావసరాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో ఒక ఇల్లు మునిగినా.. ఆ ఇంటిలో ఎన్ని కుటుంబాలు ఉంటే అన్ని కుటుంబాలకు పరిహారం అందించాలని ఆదేశించారు. బాధితులు ఎవరూ ఇబ్బందులు పడకుండా పారిశుద్ధ్య, తాగునీరు పనులను వెంటనే చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ కిట్ ల పంపిణీతో పాటు ఆర్థిక సాయం అందిస్తామని హెూంమంత్రి తానేటి వనిత హామీ ఇచ్చారు.

## రైతులను చంద్రబాబు ఏనాడూ పట్టించుకోలేదు

- ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు,కలంకౌంటర్ :** టీడీపీ అధినేత చంద్రబాబుపై ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సీరియస్ కామెంట్స్ చేశారు. రైతులను చంద్రబాబు ఏనాడూ పట్టించుకోలేదన్నారు. వ్యవసాయాన్ని కించపరిచేలా మాట్లాడిందే చంద్రబాబు అంటూ తీవ్ర విమర్శలు చేశారు. మంత్రి కాకాణి ఆదివారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబు. 14 ఏళ్లలో వ్యవసాయానికి చంద్రబాబు తీసుకున్న చర్యలు ఏంటీ?. రైతులను చంద్రబాబు ఏనాడూ పట్టించుకోలేదు. విపత్తుల సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచింది. విపత్తు కాలంలో రైతాంగానికి అన్ని విధాలా అండగా నిలిచాం. విపత్తుల సమయంలో రైతులకు చంద్రబాబు ఇచ్చిందేమిటీ?. చంద్రబాబు కూతలు కూస్తుంటే రామోజీ రాతలు రాస్తున్నారు. రైతులకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై చంద్రబాబు, రామోజీ విషం చిమ్ముతున్నారు. రాష్ట్రంలో తుపాన్, వరదల నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో స్పందించారు. సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి తగిన ఏర్పాట్లు చేపట్టగలిగాం. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశాం. విద్యుత్ విషయంలో అపారమైన నష్టం జరిగినా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేపట్టాం. గత రెండు రోజులుగా చంద్రబాబు పర్యటనలు చేస్తున్నారు. ఎక్కడా ప్రభుత్వం ఏవిధంగా విఫలమైందో స్పష్టంగా చెప్పలేక పోయారు. గతంలో రైతులను చంద్రబాబు అవమానకరంగా మాట్లాడారు. వ్యవసాయం దండగ అన్నారు. మేము పరిహారం ఎక్కువగా ఇచ్చామని అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే చంద్రబాబుకు కడుపు మంట. ఫొటోలకు ఫోజులు ఇవ్వడం చంద్రబాబు నైజం. ప్రజలతో మమేకమయ్యే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. టీడీపీ హయాంలో విత్తనాలు కోసం క్యూ లైన్‌లో నిలబడి రైతులు ప్రాణాలు కోల్పోయారు. కందిపప్పుకి, పెసర పప్పుకి తేడా తెలియని వ్యక్తి నారా లోకేష్. ఎవరి హయాంలో రైతులకు మేలు జరిగిందో బహిరంగ చర్చకు నేను సిద్ధం. దమ్ముంటే చంద్రబాబు నాతో చర్చకు రావాలి. తేదీ, టైమ్, ప్లేస్ చెబితే వస్తాను. నా సవాల్‌ను చంద్రబాబు స్వీకరించాలని అన్నారు.

## మూడు నెలల్లో ప్రజాప్రభుత్వం

- పరిశ్రమలు వస్తేనే యువతకు ఉద్యోగాలు
- తుని నియోజకవర్గంలో లోకేశ్ యువగళం
- శృంగవృక్షంలో కాకినాడ సెజ్ రైతులతో సమావేశం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- కాకినాడ సెజ్ బాధిత రైతులతో నారా లోకేశ్ ముఖాముఖి









**తుని,కలంకౌంటర్ :** గత ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను వైసీపీ ప్రభుత్వం తరిమేసిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. మూడు నెలల్లో అధికారంలోకి వస్తామని, మళ్లీ పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని

- 2లో






# ఇంటర్నేషనల్ వాసవి క్లబ్స్ అధ్యక్షుడిగా ఆర్ .రవిచంద్రన్ ప్రమాణ స్వీకారం

● ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ



**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడలో జరిగిన వాసవి క్లబ్స్ ఐకాన్ 2023 అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన సందర్భంగా 2024 వాసవి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షుడిగా ఆర్ .రవిచంద్రన్ ను సెకరెటరీగా హెచ్ ఎస్ నాగభూషణం ట్రెజరర్ గా సిద్ధ సూర్య ప్రకాష్ రావు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గా ఇరుకుల రామకృష్ణ ను నియమించి ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆఫీసర్స్ జిల్లా గవర్నర్స్ వివిధ హెూదాలో ఉన్న సభ్యులందరూ కూడా పాల్గొనడం జరిగినది అంతర్జాతీయ అధ్యక్షుడిని ఐ ఈ సి ఆఫీసర్ కొత్త ముక్తేశ్వరరావు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ భవిరిశెట్టి రామారావు, ముచ్చర్ల రామకోటేశ్వరరావు, కొత్త ఆంజనేయులు తదితరులు సత్కరించారు.

# రైతులను త్వరగా ఆదుకోవాలి

● వేదవ్యాస్ డిమాండు



**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని బూరగడ్డ వేద వ్యాస్ డిమాండ్ చేశారు. ఆదివారం కృత్తివెన్ను మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయన భారీ వర్షానికి నష్టపోయి న పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు ముందు చూపు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గంలోని మేజర్ డ్రైన్లలో పారమట్టి కూడా తీకపోవటం వల్ల రైతులు నష్టాన్ని చవి చూడవలసి వచ్చింది అన్నారు. వర్షాలు కురిసి వారం రోజులు అవుతున్నా ఇప్పటికీ పొలంలో నీరు బయటికి పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేలకు తగ్గకుండా పరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొక్క వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అపరాల విత్తనాలను కూడా రాయితీపై సకాలంలో వెంటనే అందించాలన్నారు.

# శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటూరి



**ఉలవపాడు, కలంకౌంటర్ :** మండలం ఆత్మకూరు గ్రామంలో జరిగిన శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్న కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బెల్లం కృష్ణమోహన్, అమరనేని రాములు, మద్దసాని మహేంద్ర, దామచర్ల సుబ్బా రావు, దేవినేని శింగయ్య, బండి వెంకటసుబ్బయ్య, అమరనేని శ్రీహరి, దేవి నేని శ్రావణ్ కుమార్, పలువురు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్షర ప్రస్థానం, నా జీవితమే కవిత్వం పుస్తకాన్ని ఆవిష్కరించిన నాగభైరవ




**ఒంగోలు, కలంకౌంటర్ :** బాలకృష్ణారెడ్డి ఎంత గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారో,అంత గొప్ప కవిగా పేరు పొందిన వారు అని సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ అన్నారు. నాగభైరవ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా కాకతీయ సేవాసమాఖ్య ఆఫీస్ లో జరిగిన సాహితీ కార్యక్రమం లో బాలకృష్ణారెడ్డి రచించిన అక్షరప్రస్థానం,నా జీవితమే కవిత్వం అనే పుస్తకాలను డాక్టర్ చుంచు చలమయ్య గారు ఆవిష్కరించారు. బాలకృష్ణారెడ్డి ప్రత్యేక వ్యక్తిత్వాన్ని అభినందించారు. ఈ పుస్తకాల గురించి, బాలకృష్ణారెడ్డి కవిత్వం గురించి బీనీడి కృష్ణయ్య, గురవారెడ్డి, కుర్రా ప్రసాద్, జ్వాలా ఉమామహేశ్వర శర్మ,యు.వి.రత్నం, కె.యస్వి. ప్రసాద్,శ్రీరామకవచం సాగర్, ఉన్నం జ్యోతివాసు, తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ సమావేశంలో బాదరయ్య,పోతినేని వెంకటేశ్వర్లు, బ్రహ్మానందరావు, బెజవాడ రామారావు, ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు,కంచర్ల సుబ్బారావు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభానంతరం బాలకృష్ణారెడ్డి స్పందిస్తూ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# "ఆర్యవైశ్య ఐక్యవేదిక" కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లా డుతూ ఆర్యవైశ్యులు సమాజానికి సూర్యచంద్రుల వంటి వారిని ఆర్యవై శ్యులతో తనకున్న సాన్నిహిత్యాన్ని వేదికపై నెమరు వేసుకున్నారు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే వారి తత్వం తనకు నచ్చిందని వారిని చూసి సమా జంలో ఎలా బ్రతకాలో నేర్చుకున్నానని బండి రామకృష్ణ అన్నారు మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ మాట్లాడుతూ బండి రామకృష్ణ వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా తన ప్రత్యే కతను చాటుకున్నారని అన్నారు రాజకీయాల్లో సేవే మార్గం అంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మచిలీపట్నం నియోజకవర్గ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని బాబా ప్రసాద్ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు కుల మతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలతో సత్సంబంధాలు కొనసాగిస్తారని సమాజ శ్రేయస్సు కొరకు తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజాభివృద్ధికి కేటాయిస్తూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడతారని గడ్డం రాజు తెలిపారు అనంతరం ఆర్యవైశ్య వేదిక ప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, సాయి తదితరులు బండి రామకృష్ణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు

# మూడు నెలల్లో ప్రజాప్రభుత్వం





(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా కాకినాడ సెజ్ బాధిత రైతులతో నారా లోకేశ్ ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉందన్నారు. తక్కువ కాలుష్యంతో పరిశ్రమలను తీసుకొచ్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. పరిశ్రమలు వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి. స్థానికులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాం. తెదేపా హయాంలో తీసుకొచ్చిన కియా పరిశ్రమ వల్ల వేలాది మంది జీవితాల్లో మార్పు వచ్చింది. పరిశ్రమలు వస్తే గ్రామాల రూపురేఖలు మారిపోతాయి. ఆక్వా రంగంలో 10 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఆక్వా ఉద్యోగులు ఇతర రాష్ట్రాలకు తరలివెళు న్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఫోక్స్ పరిశ్రమ తీసుకొచ్చా. ఆ పరిశ్రమలో 6వేల మంది పని చేసేవారని లోకేశ్ గుర్తు చేశారు. న్యాయం చేయాలని ప్రశ్నించిన వారిని వైసీపీ ప్రభుత్వం హింసిస్తోందన్న లోకేశ్ మూడు నెలల్లో ప్రజల ప్రభుత్వం ఏర్పడ బోతోందని ధీమా వ్యక్తం చేశారు.



# అన్నాభిషేకం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో అన్నాభిషేకం, గణపతి హెూమం కార్యక్రమాలు నిర్వహించారు.

# నందికి అభిషేకం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక మూడు స్థంబాలు సెంటర్ సమీపంలో కార్తీక మాసం త్రయోదశి సందర్భంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం లో 108 కిలోలు విభూది తో నందికి అభిషేకం చేశారు. పాలు, తేనె తో పంచాభిషేకం అత్యంత వైభవం గా నిర్వహించారు.











**ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణా జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం, కార్తీక వన సమారాధన మహెూత్సవం కార్యక్రమం లో పాల్గొన్న ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి వెనిగండ్ల రాము. భారీ సంఖ్యలో హాజరైన ఆర్యవైశ్య కుటుంబాలు.**

–గుడివాడ,కలంకౌంటర్ :

# కాపుల ఆత్మ గౌరవాన్ని పెంచింది వైఎస్సార్సీపీ

● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు





**తణుకు,కలంకౌంటర్ :** రాష్ట్రంలో కాపుల అభివృద్ధి, సంక్షేమంతో పాటు వారి ఆత్మ గౌరవం, పెంచేలా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం తణుకు మండలం తేతలి గ్రామంలో నూతనంగా నిర్మించిన కాపు సామాజిక భవనాన్ని ప్రారంభించారు. అనంతరం తేతలి గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా కాపు వన సమారాధన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. తణుకు నియోజకవర్గంలో గత ప్రభుత్వం హయాంలో వంగవీటి రంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతుల పేరుతో ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నారని, తాను ఎమ్మెల్యే గా తణుకు పట్టణంలో వివిధ గ్రామాల్లో సొంత నిధులతో విగ్రహాల ఏర్పాటు చేశామని చెప్పారు. తణుకు పట్టణంలోని ప్రధాన సెంటర్ వెంకటేశ్వర దియేటర్ సెంటర్లో వంగవీటి మోహన రంగారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతోపాటు ఆరోడ్డుకు రంగా మార్గ్ గా నామకరణ చేశామని చెప్పారు. వీటితో పాటు కాపు కార్పోరేషన్ ద్వారా అనేక మందికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అనంతరం తణుకు వెంకటేశ్వర ధియేటర్ సెంటర్లో నూతనంగా నిర్మించిన రంగా రోడ్డును ప్రారంభించారు. అనంతరం తణుకు పట్టణ కాపు సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధన కార్యక్రమాల్లో మంత్రి కారుమూరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు వంటెద్దు ఈశ్వర ప్రసాద్, గాజుల కాశీ, ఎంపీపీ రుద్ర ధనరాజు, అత్తిలి జెడ్పీటీసీ అడ్డాల జానకి, అత్తిలి మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్, ఇరగవరం జెడ్పీటీసీ అంజిబాబు, ఎంపిపి మంగతాయారు, నాయకులు ఇందుగపల్లి బలరామ కృష్ణ, తణుకు పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# షిరిడి ఘనంగా దేవకి పుట్టినరోజు వేడుకలు










**షిరిడి,కలంకౌంటర్ :** వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు షిరిడీలోని శ్రీ కాశీ అన్నపూర్ణ సత్రంలో సత్రం అధ్యక్షులు గుబ్బా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవకిని గజమాలతో సన్మానించి, కేకు కోసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ షిరిడి సాయినాధుని సన్నిధిలో తన పుట్టినరోజు వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తన పుట్టినరోజు వేడుకలు శ్రీ కాశి అన్నపూర్ణ సత్రంలో నిర్వహించినందుకు గుబ్బా చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు. గుబ్బా చంద్రశేఖర్ మాట్లాడుతూ షిరిడి సాయినాధుని అనుగ్రహంతో, శ్రీ వాసవి మాత అనుగ్రహంతో దేవకి వెంకటేశ్వర్లు వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఆయురారోగ్యాలతోఉండాలని,వాసవి సత్రాలను మరింతగా అభివృద్ధి చేయాలని, దేవకికి మంచి భవిష్యత్తును ఇవ్వాలని గుబ్బా ఆకాంక్షించారు. అంతకుముందు షిరిడి సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెంపుల్ పిఆర్ఓ డిడి పవర్ సాదరంగా స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో దేవకి బృందానికి స్వామివారి శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గాదేవర్, బచ్చు విలాస్, ఇల్లూరి లక్ష్మయ్య,మహారాష్ట్ర నాయకులు సచిన్, విశ్వాస్, ఆశిష్, సత్రం మేనేజర్ ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కోటి హనుమాన్ చాలీసా పారాయణం

● భక్తులను అలరించిన చావా నాగేశ్వరరావు చాలీసా గానామృతం.







**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో శ్రీరామచరణ్ హనుమత్ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో హనుమాన్ గురు స్వామి హనుమాన్ ప్రసాద్, శ్రీరామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్నాంజనేయ ట్రస్ట్ చెమిడిదిపాడు వారి ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో భాగంగా అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో 108 హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి అర్చక స్వామి అనంత్ స్వామి ఆధ్వర్యంలో పంచ అమృత అభిషేకం నిర్వహించి స్వామివారిని కన్నుల పండుగ అలంకరించారు. శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో వేకువజాము నుండి 108 చాలీసాపారాయణం ప్రారంభించారు. కందులూరు చావా నాగేశ్వరరావు గురుస్వామి భజన బృందం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం వివిధ బాణీల్లో పారాయణం చేశారు. వీరి బాణీలకు హనుమాన్ మాల ధారణ స్వాములు తన్మయత్వం చెంది నృత్యం చేశారు. ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది, ఆలయ ప్రాంగణం రామనామంతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి వంశీకృష్ణ రియల్ ఎస్టేట్ యజమానులు అన్న ప్రసాద వినియోగం చేశారు. ఆలయ ఈవో బైరాగి చౌదరి ఆధ్వర్యంలో చావా నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చావా నాగేశ్వరరావు మాట్లాడుతూ కలియుగంలో దైవ నామ స్మరణ ఒక్కటే ఆస్తి అని అన్నారు. ప్రతి ఒక్కరూ కేశవ నామము స్మరించాలని అన్నారు. దైవ నామ స్మరణ వల్ల మంచి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు, గోవింద స్వాములు, శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదవ సేవా సంఘం కార్తీక వన సమారాధన

-మచిలీపట్నం,కలంకౌంటర్ :










# కేసీఆర్‌ను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లిన సీఎం రేవంత్ కేసీఆర్‌ను కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రేవంత్ రెడ్డి వెంట మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ ఉన్నారు. కాగా గురువారం అర్ధరాత్రి ఎర్రవల్లి నివాసంలోని బాత్‌రూంలో కేసీఆర్ జారిపడటంతో ఎడమ తుంటికి తీవ్ర గాయమైన సంగతి తెలిసిందే. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రి వైద్యులు ఆయనకు శుక్రవారం రాత్రి తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్న వైద్యులు శనివారం వాకర్ సాయంతో నెమ్మదిగా అడుగులు వేయించారు.

# దమ్మ చక్ర బుద్ధ విహారం లో పాల్గొన్న డాక్టర్ అశోక్ కుమార్








**సింగరాయకొండ,కలంకౌంటర్ :** సింగరాయకొండ లో ఆదివారం జరిగిన దమ్మ చక్ర బుద్ధ విహారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ డాక్టర్, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ అశోక్ కుమార్ పాల్గొని, బుద్ధుడు బోధించిన విషయాలను కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధనుంజయుడు , డాక్టర్ వెంకట్రావు , శ్రీ లియాకత్ బోధి , శ్రీ అల్లు వెంకటేశ్వర్లు , శ్రీ ప్రసాద్ బోధి, అల్లు రామ నర్సయ్య, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు శ్రీ కృష్ణయ్య, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు ఇతర బుద్ధ ధర్మ అభిమానులు పాల్గొన్నారు.

# తుపానుతో నష్టపోయిన ప్రజలను ఆదుకోండి.. మోదీకి చంద్రబాబు లేఖ

● తుపాను కారణంగా 15 జిల్లాలు ప్రభావితమయ్యాయన్న చంద్రబాబు ● ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని, రూ. 10 వేల కోట్ల పంటనష్టం వాటిల్లిందని ఆవేదన ● జాతీయ విపత్తుగా ప్రకటిస్తే బాధితులకు మెరుగైన సాయం అందుతుందన్న టీడీపీ అధినేత



**విజయవాడ, కలంకౌంటర్ :** మిగ్జామ్ తుపానుతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని కోరుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖ రాశారు. తుపాను కారణంగా రాష్ట్రంలో 22 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, ప్రాణ ఆస్తినష్టం సంభవించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను తీవ్రత దృష్ట్యా మిగ్జామ్ ను జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాలని కోరారు. లేఖలోని ముఖ్యాంశాలు తుపాను వల్ల జరిగిన నష్టాన్ని మీ దృష్టికి తీసుకొచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నా.తుపాను కారణంగా రాష్ట్రంలోని 15 జిల్లాలు ప్రభావితమయ్యాయి. 100 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులు ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేశాయి. తుపాను కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రాథమిక అంచనా ప్రకారం 22 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. దీనివల్ల రూ. 10 వేల కోట్ల వరకు పంట నష్టం ఉంటుందని అంచనా. పంటలు దెబ్బతినడంతో పాటు పలు చోట్ల పశువులు చనిపోయాయి, చెట్లు విరిగిపడ్డాయి. దాదాపు 770 కిలోమీటర్ల మేర రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తాగునీరు, నీటిపారుదల, విద్యుత్, కమ్యూనికేషన్ రంగాలకు నష్టం జరిగింది. వ్యవసాయంతో పాటు ఆక్వా రంగం కూడా నష్టపోయింది. తుపాను వల్ల పంట నష్టపోయి ఆవేదనతో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మత్స్యకార పడవలు, వలలకు కూడా నష్టం జరిగింది. వారు జీవనోపాధి కోల్పోయారు. తుపాను ప్రభావం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాలేదు. పొరుగున ఉన్న తమిళనాడుపై కూడా ప్రభావం చూపింది.తుపాను తీవ్రత, నష్టం దృష్ట్యా మిగ్జామ్ తుపానును 'జాతీయ విపత్తు'గా ప్రకటించాలని కోరుతున్నాను.తుపాను నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక బృందాన్ని పంపండి. జాతీయ విపత్తుగా ప్రకటిస్తే తక్షణ, మెరుగైన సాయం బాధితులకు అందుతుంది. మీ ప్రకటన ద్వారా తుపాను బాధితులలో విశ్వాసాన్ని నింపే అవకాశం ఏర్పడుతుంది.

# అంగరంగ వైభవం గా కార్తీక మాస వన సమారాధన మహోత్సవం









**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** స్థానిక గాంధీ విద్యాలయంలో ఆర్యవైశ్య కార్తీక మాస వన సమారాధన మహోత్సవం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు ఆర్యవైశ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమాజం అధ్యక్షుడు జీ వి గున్నయ్య శెట్టి, తాడేపల్లి మెహెర్ బాబా, మోట మర్రి బాబా, తుమ్మలపల్లి జగన్నాధం,వేముల కృష్ణ, వెచ్చా గుప్తా, వేముల శ్రీనివాస్,జల్లూరి గోపీ,గుడివాడ మెహెర్ ప్రకాష్, దేసు సుబ్రహ్మణ్యేశ్వరరావు,సామా కాంతారావు తదితరులు పర్యవేక్షణ లో అంగరంగ వైభవం గా నిర్వహించారు.నగరంలో వున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ అసోసియేషన్ ల ప్రతినిధులు, ఆర్యవైశ్య కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎన్ గుప్తా,ఊర రామాంజనేయులు, చెక్కా అనిల్ కుమార్,పెరుమాళ్ళ మురళీ,యండూరి సురేష్,ఉడత్తు సురేష్, కొప్పర్తి రవి శంకర్, ఉదయగిరి సతీష్,ఉదయగిరి మురళీ, తాడేపల్లి వినోద్, ఓలేటి చంద్రశేఖర్,ఊర సురేంద్ర,జయవరపు ప్రసాద్, అకౌంటెంట్ బాలాజీ, శ్రీకాకోళపు రేణుకా రాణి, తుమ్మలపల్లి విశాలాక్షి, మాటూరి శ్రీలక్ష్మి, మాజేటి లక్ష్మి కాంతం, సామా అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

**సన్మానం...** ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రతికంటి రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి వెంట్రప్రగడ వీరాంజనేయులు కు ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.


















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com